ANN తెలుగు

# మహా పత్రిక

5-3-2026 వరంగల్








03

## ముఫ్త్ బిజిలి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ లపై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.


03

# కొమ్మాల సాక్షిగా.. చిట్టక్క శపథం

## నేను ఎమ్మెల్యేగా గెలుస్తా

నా రాజకీయ ప్రస్థానం పరకాల నుంచే

కొమ్మాల జాతరలో కొండా సుస్మిత పటేల్ సంచలన వ్యాఖ్యలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోసారి రాజకీయం ఒకసారిగా వేడెక్కింది. బుధవారం కొమ్మాల జాతరలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో కలిసి కూతురు కొండా సుస్మిత పటేల్ ప్రభ బండ్ల ప్రదర్శనలో పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని చెప్పకొచ్చారు. అది కూడా పరకాల నుండి పోటీకి సిద్ధం అవుతున్నట్లు సుష్మిత క్లారిటీ ఇచ్చారు. దీంతో, పరకాల రాజకీయంపై ఆసక్తి నెలకొంది. మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత.. బుధవారం వరంగల్ జిల్లాలోని కొమ్మాల జాతరకు వచ్చారు.



మహా వరంగల్ బ్యూరో


# పెద్దలసభకు వేమన్న

వేంనరేందర్ రెడ్డికి రాజ్యసభపై ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్‌లో హర్షం

అందరివాడికి ఎట్టకేలకు పదవి

రాజ్యసభకు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేత, ఓరుగల్లు రాజకీయాల్లో అత్యంత కీలక నాయకుడికి వేం నరేందర్ రెడ్డికి ఖరారైంది. ముఖ్యమంత్రికి సన్నిహి తుడైన వేం నరేందర్ రెడ్డి అందరివాడుగా ముద్రపడగా, ఇపుడు రాజ్యసభ ఖరారైందన్న వార్తలు జిల్లా రాజకీ యాల్లో ఉత్సాహం నింపుతున్నాయి. గురువారం ఉద యం ఆయన నామినేషన్ వేయనున్నారు. తనను రాజ్య భకు ఖరారు చేయడంపై వేం నరేందర్ రెడ్డి పార్టీ హైకమాండ్‌కు, ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

మహా, వరంగల్ బ్యూరో




03

## ఆర్యభట్ట స్కూల్ విద్యార్థిపై హత్యాయత్నం

తొర్రూరు పట్టణ కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారిలో ఉన్న ఆర్యభట్ట ప్రైవేట్ పాఠశాల, లో ఫిబ్రవరి 24 న విద్యార్థి పై హత్యాయ త్నం జరిగిన ఘటనలో విద్యార్థి తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేయడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధ వారం, స్థానిక తహశీల్దార్ జి శ్రీనివాస్, ఆర్ ఐ నజీముద్దీన్ నెల్లికుదురు ఎం ఈ ఓ, తొర్రూర్ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ఆధ్వర్యంలో ఘటన పై పాఠశాలకు విచ్చేసి న్యాయ విచారణ చేపట్టారు.

## ఎస్సీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ

నిరంతరం చదువుకునే విద్యార్ధులపైనే ప్రత్యేక దృష్టి అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అం దజేయడంలో అహర్నిశలు కృషి చేస్తున్న వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ పట్టణంలోని శివనగర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శిం చారు. సరిపోల్చి పరిశీలించారు.


06

## తవ్వారు.. వదిలేసారు

పేరుకే స్మార్ట్ సిటీ.. నగరంలో కొన్ని చోట్ల ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తా చెదారం దీంతో దోమలు, ఈగల తో నగర ప్రజలు రోగాల పాలవుతున్నారు. వరంగల్ మహానగరం లోని కాశీబుగ్గ ప్రాంత పరిధిలో డ్రెనేజీ నిర్మాణం అస్తవ్యస్తంగా చేపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. చేపట్టిన పనులు కూడా పూర్తిస్థాయిలో చేపట్టకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.


04

మహా పత్రిక
ANN తెలుగు

# ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక అమలుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్



**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశమై అమలు విధానం పై దిశానిర్దేశం చేశారు. ఈనెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో 99 రోజులపాటు వివిధ శాఖలకు సంబంధించిన పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించడం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి-పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం – ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి అరైవ్ అలైవ్ కార్యక్రమం హోం , రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్-సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత రక్షణ - డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు-విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు.



## ఏపీ హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్


**హన్మకొండ మహా:** హన్మకొండ నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్ ను బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో న్యాయమూర్తిని కలిసి పూలమొక్కను అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిపాలన సంబంధిత అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు.

## జడ సతీష్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వన్నాల



**మహా వరంగల్ బ్యూరో:** బీజేపీ వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి కట్రియాల గ్రామానికి చెందిన నాయకులు జడ సతీష్ మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ గ్రామంలో ఎదుగుదలకు అహర్నిశలు పాటుపడిన నాయకుడు అని ఆయన మరణం ఎంతో వేదనకి గురిచేసిందని వారి మరణం తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, సీనియర్ నాయకులు మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, చెంగల రాజు, సుల్తాన్ రాజు , చెంగల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికకు పటిష్ట కార్యాచరణను రూపొందించాలి



**హన్మకొండ మహా:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్ ్స హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ కార్యక్రమ అమలుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణపై చర్చించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కింద చేపట్టాల్సిన అంశాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ, విద్యుత్, వైద్య, మహిళా శిశు సంక్షేమ, ఆర్ అండ్ బి, రవాణా, రెవెన్యూ తదితర శాఖల కార్యాచరణ ప్రణాళికలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి నిర్దేశిత గడువులో అమలు చేయాలని ఆదేశించారు. మార్చి 6న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వేగంగా పరిష్కరించాలని, అనవసరంగా నిల్వ ఉన్న స్క్రాప్‌ను డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, రైతు వేదికలలో రైతులు చురుకుగా పాల్గొనేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద చేపట్టిన పనులను పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలు స్వయం ఆదాయం (ఓన్ ఇన్ కమ్) సాధించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాల భవనాల్లోకి మార్చే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల పూర్తి, సేవల మెరుగుదల, ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరే విధంగా కార్యక్రమాలు అమలు కావాలని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భద్రతా చర్యలు, వివిధ వర్గాల వారి సంక్షేమం, కల్తీ కల్లు, మత్తు పదార్థాల నిరోధానికి చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలు, రైతు సంక్షేమం.. వ్యవసాయం, విద్య, యువత.. క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డా. కన్నం నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఇతర జిల్లా అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# కొమ్మాల సాక్షిగా.. చిట్టక్క శపథం

**మహా వరంగల్ బ్యూరో:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోసారి రాజకీయం ఒకసారిగా వేడెక్కింది. బుధవారం కొమ్మాల జాతరలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో కలిసి కూతురు కొండా సుస్మిత పటేల్ ప్రభ బండ్ల ప్రదర్శనలో పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని చెప్పుకొచ్చారు. అది కూడా పరకాల నుండి పోటీకి సిద్ధం అవుతున్నట్లు సుష్మిత క్లారిటీ ఇచ్చారు. దీంతో, పరకాల రాజకీయం పై ఆసక్తి నెలకొంది. మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత.. బుధవారం వరంగల్ జిల్లాలోని కొమ్మాల జాతరకు వచ్చారు. జాతర వేదికగా కొండా సుస్మితా మాట్లాడుతూ..'నా తల్లిదండ్రుల రాజకీయ ప్రస్థానం కొమ్మాల జాతర నుండి ప్రారంభమైంది. నేను కూడా రాజకీయాల్లోకి వస్తాను. నా రాజకీయ ప్రస్థానం కూడా ఇక్కడి నుంచే మొదలవుతుందని కొండా మురళీ ఇప్పటికే ముగ్గురు నలుగురు గుండెల్లో నిద్ర పోతున్నాడని సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లాలో మరోసారి రాజకీయ దుమారం రేపుతున్నాయి. నేను పరకాలకు వస్తా మీ బాధలు తీరుస్తానని మీరంతా ఉన్నారు నాకు అర్థం అవుతోందని పరకాలలో ప్రతీ కార్యక్రమానికి వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లోకి నేను వస్తున్నానని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నేను తప్పకుండా పోటీ చేస్తానని పరకాల నుంచి పోటీ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని మీకు సేవ చేసేందుకు నేను మీ ముందుకు వస్తున్నానని అన్నారు. పరకాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడమే కాదు తప్పకుండా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. మా నాన్న కొంచెం ప్రశాంతంగా మాట్లాడమన్నారు అందుకే నెమ్మదిగా మాట్లాడుతున్నా.. లేకపోతే మరోలా ఉండేది అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనంతరం కొండా మురళి మాట్లాడుతూ మీ దయతో నాయకుడిని అయ్యానని పరకాల గడ్డ కొండా మురళి అడ్డా అని నా కూతురు నాకంటే ధైర్యవంతురాలని ఎంతటి వారినైనా దైర్యంగా ఎదుర్కొంటుందని వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి చిట్టక్క పోటీ చేయడం ఖాయమని తేల్చి చెప్పారు. నా కూతురు కొండా సుస్మిత పటేల్ (చిట్టెక్కను) కూడా నాలాగే ఆదరించాలని పరకాల నియోజకవర్గ ప్రజలను కోరారు. ఇక చిట్టక్క పరకాల నియోజకవర్గానికి అండగా ఉంటుందని పరకాల ప్రజల బాగోగులు ఆమె చూసుకుంటుందని



వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా జాతరలో అనుచరులు ఇచ్చిన కత్తితో కొండా మురళి తో పాటు కూతురు సుస్మిత పటేల్ కత్తిని తిప్పడం వివాదాస్పదమైంది.

# పన్ను చెల్లింపులో ఏలాంటి రాయితీ లేదు

**హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్**
**పన్ను వసూళ్లపై అధికారులతో సమీక్ష**



**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఆస్తి పన్ను నీటి పన్ను చెల్లింపులపై ఎలాంటి రీబెట్ లేదా వడ్డీ మాఫీ అవకాశం లేదని నగర ప్రజలు గమనించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కోరారు. కార్పొరేషన్ కు బకాయిగా ఉన్న ఆస్తి, నీటి పన్నులను తక్షణమే చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం హన్మకొండ జిల్లా సమీకృత కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బల్దియా రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో పన్ను వసూళ్ల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో జీహెచ్ఎంసీ మాదిరిగా పన్ను చెల్లింపులపై రీబెట్ అవకాశం ఉంటుందని కొందరు అపోహ పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో జీహెచ్ఎంసీ అమలు చేసే చట్టాలు, జీడబ్ల్యూఎంసీ అమలు చేసే చట్టాలు వేర్వేరుగా ఉంటాయని స్పష్టం చేశారు. అందువల్ల ఎలాంటి రీబెట్ లేదా వడ్డీ మాఫీ ఉండదని మరోసారి స్పష్టం చేశారు. నగరానికి సంపూర్ణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు అందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన పన్ను లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని అన్నారు. గతంలో పన్ను లక్ష్యాలను చేరుకోకపోవడం వల్ల కొన్ని మున్సిపాలిటీలకు నిధులు కోల్పోయిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేశారు. బల్దియా పరిధిలో ప్రస్తుతం సుమారు రూ.34 కోట్ల పన్ను బకాయిలు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపుకు కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, పూర్తి స్థాయిలో పన్ను వసూళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన వాహనాలు, హోం గార్డుల సహకారం అందించబడుతుందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి వందశాతం వసూళ్లకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత ఉన్నతాధికారులతో సమన్వయం చేసి చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తి పన్నులతో పాటు నీటి (నల్లా) పన్నుల వసూళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్, సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, షహజాది బేగం, బాకం సంతోష్, ఐటి మేనేజర్ రమేష్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఫ్త్ బిజిలి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**
**ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**హనుమకొండ మహా:** పధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ లపై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకానికి సంబంధించి జిల్లాలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ( టీజీ రెడ్ కో ) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఒక కిలో వాట్ సోలార్ ప్యానల్ కు 30 వేల రూపాయలు, రెండు కిలో వాట్స్ సోలార్ ప్యానెల్ కు 60 వేల రూపాయలు, మూడు కిలోవాట్లు అంతకంటే ఎక్కువ ఉన్నవాటికి 78 వేల రాయితీ ఉందని తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవడం ద్వారా గృహ అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్తును పవర్ గ్రిడ్ కు అందజేయడం ద్వారా




ఆదాయం కూడా పొందే అవకాశం లభిస్తుందన్నారు. ఈ పథకానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ ప్రచార వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా సమాఖ్యల ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, టీజీ రెడ్ కో అధికారి మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ మధుసూదన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్యభట్ట స్కూల్ విద్యార్థిపై హత్యాయత్నం

**ఘటన పై విధ్యా శాఖ అధికారుల విచారణ**
**బాధితుల వాంగ్మూలం రికార్డ్ చేసుకున్న అధికారులు**

**తొర్రూరు మహా:** తొర్రూరు పట్టణ కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి లో ఉన్న ఆర్యభట్ట ప్రైవేట్ పాఠశాల, లో ఫిబ్రవరి 24 న విద్యార్థి పై హత్యాయ త్నం జరిగిన ఘటనలో విద్యార్థి తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేయడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం, స్థానిక తహశీల్దార్ జి శ్రీనివాస్, ఆర్ ఐ నజీముద్దీన్ నెల్లికుదురు ఎం ఈ ఓ, తొర్రూర్ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య,



ఆధ్వర్యంలో ఘటన పై పాఠశాలకు విచ్చేసి న్యాయ విచారణ చేపట్టారు. బాధిత తల్లిదండ్రులను, విద్యార్థులను, పాఠశాల వార్డెన్ మురళి, నీ కరస్పాండెంట్ మధుకర్ రెడ్డిని విచారించారు. అనంతరం ఆర్యభట్ట స్కూల్ హాస్టల్, విద్యార్థి ఉన్న హాస్టల్ గదిని, క్షుణంగా పరిశీలించారు. అనంతరం ఇరువైపులా వాంగ్మూలాలను వ్రాతపూర్వకంగా, తీసుకొని పై అధికారులకు నివేదికను అందజేస్తామని, జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని పరిశీలించిన తర్వాత, ఈ ఘటనకు పాఠశాల యాజమాన్యం కారణమని తేలితే జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# తవ్వారు వదిలేసారు

- నగరంలో బల్దియా అధికారుల నిర్వాహకం
- డ్రైనేజీలోనే తాగునీటి పైపులు
- కాశీబుగ్గలో మురికి కాల్వల నిర్మాణం అస్తవ్యస్తం
- పట్టించుకోని బల్దియా అధికారులు



**మహా వరంగల్ బ్యూరో:** పేరుకే స్మార్ట్ సిటీ.. నగరంలో కొన్నిచోట్ల ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తా చెదారం దీంతో దోమలు, ఈగల తో నగర ప్రజలు రోగాల పాలవుతున్నారు. వరంగల్ మహానగరం లోని కాశీబుగ్గ ప్రాంత పరిధిలో డ్రెనేజీ నిర్మాణం అస్తవ్యస్తంగా చేపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. చేపట్టిన పనులు కూడా పూర్తిస్థాయిలో చేపట్టకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అసంపూర్తి నిర్మాణంతో వరద నీటి ముంపు సమస్య ఎలా పరిష్కారమవుతుందని ప్రశ్నిస్తున్నారు. నగరంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు నెమ్మదిగా చేపడుతున్నారని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో మురికి కాలువలోనే మంచినీటి పైపులైన్ తేలుతుండడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పైపు పగిలితే మురికి నీరు లోపలికి వెళ్లకుండా ఉంటుందా? అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో ఎక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్న అధికారులు మాత్రం పర్యవేక్షించడం లేదని ప్రజలు వాపోతున్నారు. నగరంలో చేపట్టిన చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలకే సంబంధిత అధికారులు పరిమితమవుతున్నారని వీరి పర్యవేక్షణ లేని కారణంగా కాంట్రాక్టర్లు పనుల విషయంలో నిర్లక్ష్యం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్న మాట. కాశిబుగ్గలో చేపట్టిన పనులు పర్యవేక్షణకు వరంగల్ మహానగర పాలక సంస్థకు చెందిన అధికారులు ఎవరూ రాకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులు ఏస్థాయిలో జరుగుతున్నాయో కూడా పట్టించుకోరా అంటూ ప్రశ్నిస్తున్నారు. వర్షాలు భారీగా కురిసినప్పుడల్లా వరద నీటికి కాలనీ మొత్తం నీట మునుగుతున్న విషయం తెలిసీ కూడా డ్రెయినేజీ నిర్మాణం పకడ్బందీగా చేపట్టకపోవడం పట్ల అధికారులను నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పనుల తీరును పరిశీలించి, పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు

## విద్యార్థుల పూర్తి భద్రత యాజ మాన్యాలదే



**తొర్రూరు మహా:** ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లలోని హాస్టల్లలో ఉండి చదువుకునే విద్యార్థులు, ఇంటి నుండి వచ్చిపోయి చదువుకునే విద్యార్థుల యొక్క భద్రత ఆయా సంస్థల బాధ్యులు, యాజమాన్యాలదేనని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి అన్నారు.ఇటీవల తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట స్కూల్ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న 5వ తరగతి విద్యార్థులకు జరిగిన సంఘటనపై విషయ సేకరణ నిమిత్తం బుధవారం పాఠశాలను సందర్శించి తోటి విద్యార్థులు, బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, యాజమాన్యంను సంప్రదించి సంఘటనపై ఆరాతీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు,ఆర్డర్స్,విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యా సంస్థల పని రోజుల్లల్లోని పని వేళల సమయాల్లో డే స్కాలర్స్ మరియు ఆయా విద్యా సంస్థలు నిర్వహించే హాస్టల్ వసతిలో ఉండి విద్యనభ్యసించే విద్యార్థుల యొక్క పూర్తి బాధ్యత, భద్రత ఆయా విద్యా సంస్థల బాధ్యులు, యాజమాన్యాలు చూసుకోవలసి ఉంటుందని సూచించారు.విద్యా సంస్థలు విద్యార్థులకు భయం లేని ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా, స్వేచ్ఛగా, ఆరోగ్యకరమైన పోటీతత్వంతో కూడిన విద్యార్జన పొందుటకు కావలసిన సౌకర్యాలను, పరిస్థితులను కల్పించాలని సూచించారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జస్టిస్ మానవేంద్రనాథ్ కు ఆలయ ధర్మకర్త శ్రీ తొనుపునూరి వీరన్న, అధికారులు వేదస్వస్తి, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం అర్చకులు శ్రీ టక్కర్లు సత్యం ఆధ్వర్యంలో అర్చకులు, వేద విద్యార్థులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రం బహూకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కోర్టు పలువురు న్యాయమూర్తులు తదితరులున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు ఆలయ అధికారులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ లు గందె కల్పన నవీన్, జన్ను షీబారాణి అనిల్ తో పాటు టి.ఎన్ జి.ఓ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ పలువురు యూనియన్ నాయకులు, తదితరులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



FOLLOW: @ANNTELUGU
5-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# డివిజన్లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్







**మహా వరంగల్ బ్యూరో:** వర్ధన్నపేట ఎమ్మెల్యే కర్నన్ నాగరాజు జన్మదిన వేడుకలను బుధవారం ఏనుమాముల మార్కెట్ రోడ్ బాలాజీ నగర్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్, డివిజన్ లోని పలు కాలనీ అధ్యక్షులు పార్టీ శ్రేణుల సమీక్షంలో హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ వజ్ర కాలనీ అధ్యక్షులు మంచన రాజు, కాంగ్రెస్ పార్టీ సాయి గణేష్ కాలనీ అధ్యక్షులు బుస్స మహేష్, కాంగ్రెస్ పార్టీ మధుర నగర్ కాలనీ అధ్యక్షులు గూడూరు ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీ గణపతి కాలనీ అధ్యక్షులు పోరండ్ల ప్రకాశం, గుడిమల్ల రాజశేఖర్,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు

**హన్మకొండ మహా:** టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజ భద్రయ్య ఆధ్వర్యంలో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు హసన్ పర్తి మండలం భీమారం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ భద్రయ్య కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి మాట్లాడుతూ ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న డాక్టర్ పి కాళీ ప్రసాద్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా సంగెం మండలంలోని పోచమ్మ తండాలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ హోలీ వేడుకల్లో పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొని రంగులు పూసుకుంటూ ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామెర్ల చంద్రమౌళి ఎండి రహమతుల్లా అవనిగంటి సతీష్ భూక్యా వెంకన్న గుగులోతు శాంతమ్మ సారంగం తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న డిసీసి అధ్యక్షులు ఇనగాల

**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా దామెర మండలం కోగిల్వాయి గ్రామంలో వెలసిన శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామి వారి జాతర సందర్భంగా అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవ వేడుకలకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసీసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా జాతర చైర్మన్ రమాకాంత్ ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- దాడికి పాల్పడిన వారి పై కేసులు నమోదు
- మట్టేవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** తేదీ 3 3 2026 రాత్రి 8:00 గంటలకు వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేణు రావు కాలనీలో ఘర్షణ జరిగింది. ఈ విషయంపై 4 3 2026 సాయంత్రం 7:00 గంటలకు బోయిని శివకృష్ణ (28), ప్రైవేట్ ఉద్యోగి స్థానిక మొట్టెవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ప్రకారం, బండి సాయికుమార్, గొల్లపల్లి వినీత్, రోహిత్ తో పాటు మరికొందరు ఇంటి ముందు మద్యం సేవించగా, వాచ్మన్ ప్రశ్నించడంతో పాత కక్ష పెట్టుకుని అదే రోజు రాత్రి ఇంటి వద్దకు వచ్చి గొడవకు దిగారు. ఫిర్యాదుదారుని తల్లి, వాచ్మన్ తో పాటు ఫిర్యాదుదారుని పై రాళ్లు విసిరి దాడి చేసి గాయపరిచినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా ఇంటి తలుపులు, షెడ్ డబ్బా, కరెంట్ మీటర్ తో సహా కారును కూడా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో సుమారు రూ.70,000ల ఆస్తి నష్టం జరిగినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని మట్టేవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.

# ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్యే



**హన్మకొండ మహా:** శ్రీ శ్రీ శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.తదనంతరం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే నాగరాజుకి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మార్క రాజు డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ

- మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ట్యూటర్‌ను నియమించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మహా వరంగల్ బ్యూరో: నిరంతరం చదువుకునే విద్యార్థుల పైనే ప్రత్యేక దృష్టి అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేయడంలో అహర్నిశలు కృషి చేస్తున్న వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ పట్టణంలోని శివనగర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థుల హాజరు వివరాలను రికార్డులతో సరిపోల్చి పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. బియ్యం బస్తాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించడంతో పాటు బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన కూరగాయలను కూడా పరిశీలించి వాటి నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం , స్నాక్స్ సమయానికి, సరైన ప్రమాణాలతో అందుతున్నాయా లేదా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా కంప్లైంట్ బాక్స్‌లో తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని ప్రోత్సహించారు. వసతి గృహంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రత్యేక ట్యూటర్‌ను నియమించి అదనపు పాఠాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

